# మబ్బు విడిన చందమామ

## ఇంద్రకంటి రాజ్యలక్ష్మి

తన గదిలో ఒంటరిగా కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తోంది మాలతి. గత నెల రోజులుగా కూడ ఆ అమ్మాయిని ఒంటరిదాన్ని చేసి ఊపి పారేస్తున్నాయి ఆలోచనలు. అయితే నిన్నటి దాకా... నిన్నటిదాకా ఏమిటి ఈ రోజు మధ్యాహ్నం దాకా సహజంగా కన్నెమనసు ఊహల్లోని కమ్మదనం.... ఆ తాలూకు పంచరంగుల అందాల లోకం ఇవన్నీ ఆ అమ్మాయి ఊహల్లో పుష్కలంగా తొణికిసలాడాయి. ఈ రోజున అంటే ఓ గంటనుండీ ఆ ఊహల్లో మధురిమ అంతా తుడిచిపెట్టుకుపోయి దాని స్థానంలో మొదట ఆశ్చర్యం తరవాత అయోమయం ఆ వెనక సంధించి వదలిన బాణంలా దూసుకువచ్చి ఆమె ఆలోచనల్లో నాటుకుపోయింది తీవ్రత.

మధ్యాహ్నం పెళ్ళివారి దగ్గర నుండివచ్చిన లెటర్‌లోని సారాంశం మాలతి గుండెలో సంచలనాన్ని రేపింది. అయినా తను ఆ ఉత్తరం తాలూకు నిజానిజాల్ని లక్ష్యపెట్టదు. ఇలాంటి ఉత్తరమే తన గురించి ఎవరైనా పెళ్ళికొడుకు తండ్రిగారికి వ్రాసి ఉంటే....? ఆ పరిణామం ఊహించుకుంటే వళ్ళు మండిపోతోంది దాన్ని తీసుకువచ్చి తన తండ్రి ముఖాన విసిరికొట్టి నోటికొచ్చినట్లల్లా వాగి తన బ్రతుకుని నడిపేటి నావలో కూలేసి తనచుట్టూ ఓ తుఫాను సృష్టించి వెళ్ళేవాడు కాదూ....?

మరి.... తన తండ్రి చేసింది ఏమిటి? కన్నబిడ్డ జీవిత సమస్య అని అయినా చూడక స్వజాతి పక్షపాతం చూపుతున్నాడు. "ఊ! ఏడిచినట్టుంది. ఎవరో మతిలేని వెధవాయి పని. అయినా మగాడు బయట అడుగు పెట్టాక సవాలక్ష పనులు చేస్తాడు. ఎవరు చూడొచ్చారు. ఇదుగో అమ్మాయి ఈ వెర్రిమొర్రి వ్రాతలు నమ్మి బంగారంలాంటి సంబంధాన్ని అందునా కానీ కట్నం పుచ్చుకోని అబ్బాయిని వదులుకుంటామా? అనవసరంగా మనసుని పాడు చేసుకోకు. అయినా ఆడది తప్పుచేస్తే కాకుల్లా పొడుచుకుతింటుందీలోకం. ఏదీ.... మగాణ్ని ఎవరైనా వేలెత్తి చూపగలిగారూ? పెళ్ళయ్యాక ఇదుగో మీ అమ్మ నన్ను కొంగున ముడేసుకోలేదూ? అలాగే ఎవరైనా పెళ్ళవగానే చచ్చినట్టుగా దారికొస్తారు" నవ్వుతూ అలా తేలగొట్టి పారేశారు నాన్న.

"అబ్బాయికేం? మగ మహారాజు? పెళ్ళయ్యాక సర్దుకుపోక ఏం జేస్తాడే అమ్మడూ? ఓర్వ మాలిన వాళ్ళు కుళ్ళుతో చేసిన పనిఇది. ఇదేం మనసులో పెట్టుకోమాకు" అది అమ్మ వంతపాట.

అంతవరకూ అణిగి ఉన్న ఊహలు తల్లిదండ్రుల మాటలు విన్నాక గాలికి రేగిన మంటల్లా ప్రజ్వరిల్లినాయి. మగజాతి గురించి ఇంత విశాలంగా ఆలోచించగల ఈ మనుషుల మనసులు ఆడజాతి దాకా వచ్చేసరికి ఎందుకింత ఇరుకైపోతాయి. ఏమిటీ మగాడి గొప్ప"

> వ్రాసిన లెటర్‌ని నేను నమ్మాననుకున్నారా? అయినా తాజాపూలకీ, కాగితం పూలకీ తేడా తెలుసుకోలేని వెర్రివాడినేం కాదు. మిమ్మల్ని చూసిన కళ్ళతో మరే ఆడపిల్లని నా జీవిత భాగస్వామిగా చూడలేను. నాకు మీరు కావాలి. నేను మిమ్మల్ని పోగొట్టుకోను!

ఈ ప్రశ్నలే వివిధ రూపాల్లో ఎదురై ఆ యువతి మనసుని కుతకుతలాడించాయి.

స్విచ్ ఆన్ అవటం ఆ వెనకే గదినంత వెలుతురు పరుచుకోవటంతో ఉలిక్కిపడి గుమ్మంలోకి చూసింది మాలతి.

"అదేమిటే! లైటైనా వేసుకోకుండా చీకట్లో కూర్చుని ఏమిటి ఆలోచిస్తున్నావు. ఈ కాలం పిల్లలకున్న రోగమే ఇది. గోరంతని కొండంతలు చేసి బుర్రంతా పగులగొట్టుకుని మరీ ఆలోచిస్తారు. ఇంకా ఆ ఉత్తరాన్ని పట్టుకునే వేలాడుతున్నావా?"

తల్లినోసారి చురుగ్గా చూసి తల తిప్పేసుకుంది మాలతి.

"కోపాలకేం కొదువ లేదు. అయినా పైసా కట్నం పుచ్చుకోకుండా నెలకి వెయ్యి రూకలు సంపాదించే లక్షణమైన కుర్రాణ్ణి వదులుకుని కట్నాలు గుమ్మరించి నీకు మొగుణ్ణి తెచ్చే స్తోమత మాకున్నదీ చూస్తున్నావుగా. మీ తమ్ముడి కాలేజీ చదువులకి మీ అక్కయ్య పెళ్ళప్పటి తీరని అప్పులకి ఈ సంసారం లాక్కు రావటానికీ మీ నాన్న తెచ్చే ఆ బడిపంతులు జీతపురాళ్ళతో ఎలా నెట్టుకొస్తున్నదీ చూస్తూనే ఉన్నావుగా. భగవంతుడి దయతో కళ్ళకద్దుకుని చేసుకోవాలనిపించే రూపం ఉంది గనక సరిపోయింది. అయినా మనం కళ్ళతో చూసామా చెవులతో విన్నామా ఆ అబ్బాయి ఆడస్నేహాలు చేసి చెడిపోయాడని? కళ్ళతో చూడకుండా దేన్నీ నమ్మకూడదు" అన్నది రుక్మిణమ్మ కూతురిని బుజ్జగించే ధోరణిలో.

అంతావిని నిట్టూర్చి "అమ్మా! చాలా బాగా చెప్పావు! రేపు నీ కాబోయే కోడలి గురించి చెడుగా ఎవరైనా లెటర్ వ్రాస్తే కూడా ఇంత ఓపిగ్గా సరుకుపోతే ఎంతైనా సంతోషిస్తాను" అన్నది మాలతి పంటి బిగువున.

"ఇలాంటి ఊహలకేం? మహ బాగా వస్తాయి. పిచ్చిపిచ్చి ఊహలతో మనసు పాడవటం తప్ప లాభం లేదు. అలాగని ఏదీ ఆగదు. అంతకన్నా ఏం చెప్పాలి. నువ్వేం చిన్నపిల్లవి కాదు!" అనేసి వెళ్ళిపోయింది రుక్మిణమ్మ.

మొదటిసారిగా తల్లి మీది పూజ్యభావం సడలింది మాలతిలో. చదువుకున్న ఒక్క తల్లి నూరుమంది గురువులతో సమానం అయినట్టుగానే ఈ చదువురాని పిచ్చితల్లులు తమ పిల్లల




భవిష్యత్తుకు పునాదులు లేకుండానే మేడలు కడతారు కాబోలు! ఏది ఏమైనా కాని ఈ పక్షపాత ధోరణి నేనెంత మాత్రం సహించను అనుకుంది.

'చూస్తాను. ఈ పెళ్ళి ఎలా చేస్తారో వాళ్ళకా అవకాశం ఎలా వస్తుందో?....అదీ చూస్తాను' ఏదో నిర్ణయించుకుని తల పంకించి అసహనంగా తలవిదిల్చి వళ్ళు విరుచుకుని లేచింది మాలతి.

* * *

"అరెరె! బావగారా....! రండి! రండి! ఇంట్లో అంతా కులాసాయేనా!" చదువుతున్న పేపరు పక్కనపెట్టి గుమ్మంలో కాలుబెట్టిన కాబోయే వియ్యంకుడిని చిరునవ్వుతో పరామ

ర్శించి సాదరంగా ఆహ్వానించాడు పాండు రంగం.

అదోమాదిరిగా తల తిప్పుతూ "అహాఁ !" అన్నాడు రాజశేఖరం.

ఆ తల తిప్పటంలోని వ్యంగ్యాన్ని మగ పెళ్ళివారి దర్పంలా సరిపెట్టుకున్నాడు పాండు రంగం.

"అమ్మాయి మాలూ ! మీ మామ గారొచ్చారు. కాళ్ళకు నీళ్ళు తెచ్చి ఇవ్వమ్మా !" అని లోపలున్న మాలతిని కేకేసాడు.

గదిలో నవలా పఠనంలో లీనమైన మాలతి ఉలికిపడి లేచి పుస్తకాన్ని పక్కనపెట్టి లేచి ఓసారి గుండెలమీద చేయి వేసుకుని గుండె నిండా గాలి పీల్చి బకెట్టుతో నీళ్ళు చెంబు పట్టు తీసుకెళ్ళి గచ్చు దగ్గర పెట్టింది. ఓసారి రాజశేఖరం ముఖంలోకి నిశితంగా చూసి పైకి కనబడకుండా నవ్వుకుని లోపలకెళ్ళి వంటింట్లో పెరటి గాలికి హాయిగా నడుంవాల్చి నిదిరిస్తోన్న తల్లిని "అమ్మా ! మీ వియ్యంకుడు గారొచ్చారు. వెళ్ళి మర్యాద చెయ్యి !" అంది చిరునవ్వుతో.

ఆ నవ్వుకు మరో అర్థం చెప్పుకుని కంగారుగా లేచి నిదుర ముఖం సవరించుకుని హాల్లో కెళ్ళి "బాగున్నారా అన్నయ్యా ! ఇదేనా రావటం ! వదినా పిల్లలూ కులాసాయేగా ?" అని ప్రసన్నంగా చూస్తూ ప్రశ్నించింది.

"ఆఁ ! ఇంకా మీ పిల్లతో మా వాడికి పెళ్ళి అవలేదుగా ! మరి.... బాగున్నట్టే !" విదానంగా అన్నా ఉండాల్సినంతవాడిగా ఉంది పాండురంగం దంపతులకి గ్రుచ్చుకున్నది రాజశేఖరం వదిలిన వాగ్బాణం.

"అంటే....?" రుక్మిణమ్మ కనుబొమలు ముడివడ్డాయి.

"బావగారేదో మనసులో పెట్టుకుని మాట్లాడుతున్నారు రుక్మిణీ ! ఎప్పటిలా మనిషి ఉల్లాసంగా లేరుమరి !" నానుస్తు చెప్పాడు పాండురంగం.


"మీలాంటి వారి సంబంధం తగిలాక ఎక్కడుంటుందయ్యా ఉల్లాసం ? ఆడపిల్లని హద్దుల్లో పెట్టుకోక ప్రజల కొంపల నెందుకయ్యా కూల్చటం ! గుట్టుచప్పుడుకాకుండా తిరుగుబోతు పిల్లని మావాడికి అంటగడదామనుకున్నారు గాని.... లోకం మీ రనుకున్నంత గుడ్డిదికాదు.... ! దీని కేమిటి మీ సమాధానం ?" ఓ ఇన్‌లాండ్ కవర్‌ని తీసి పాండురంగం పాదాల దగ్గరికి గిరాటేసాడు రాజశేఖరం.

ఆత్రంగా దాన్నందుకుని చదవటం మొదలెట్టాడు పాండురంగం.

"అయినా....మీ సమాధానమూ, చచ్చుబండలూ ఎవడిక్కావాలి గనుక ! ఈ దేశంలో ఆడపిల్లలకేం కరువులేదు" అంటూ విసురుగా లేచాడు రాజశేఖరం.

గుమ్మంలో నిలబడి ఈ తతంగాన్ని చూస్తున్న మాలతి గుమ్మంలో నుండి బయటకొచ్చి రాజశేఖరంగార్ని చూస్తూ "కాసేపు ఆగండి !" అంది శాసించినట్టుగా.

ఫామిలీ ట్రైప్ —ఎన్. రవిశంకర్






మెంటల్

సిటీ బస్ వెళుతోంది.

బస్‌లో ఓ ఆసామీ ఉపన్యాసం దంచేస్తున్నాడు. పాలనావ్యవస్థ, యంత్రాగం, ప్రజాస్వామ్యం, సోషలిజం - ఏకబిగిన లెక్చరిచ్చేస్తున్నాడు

ఇంతలో కండక్టర్ వచ్చాడు. "ఇదుగో మీ టికెట్" అన్నాడు.

"ఎక్కడికి ఇచ్చారు?" అడిగాడతను.

"మెంటల్ హాస్పిటల్‌కి" అన్నాడు కండకర్.

—వై. పాండురంగ (లక్ష్మీనారాయణపురం)

రాజశేఖరం ఇచ్చిన లెటర్ చదివిన పాండురంగం పాలకం పాతాళానికి కృంగిపోతున్నట్టుగా ఉంది. తండ్రిని జాలిగా తిరస్కారంగా చూసింది మాలతి.

"నాన్నా ! కడుపు తీపి అందరికీ ఒక్కటే కదా ! ఈ పాటి పౌరుషం మీ కెందుకు లేకపోయింది. ఆయన్ని చూడండి ! ఒక తిరుగుబోతు అమ్మాయితో పెళ్ళి చేస్తే కొడుకు జీవితం పాడై పోతుందని పని గట్టుకుని మరీ వచ్చి మీ సంబంధం మాకక్కర్లేదని నిర్మొహమాటంగా చెప్పి వెళుతున్నారు ! మరి మీరు .... ! ఆడపిల్ల గుండెలమీద కుంపటికదూ ? దాన్ని వదిలించు కోవటానికి ఎదురుగా ఏ ఏరు తగిలినా.... అందులోకి విసిరేయగలరుమీరు ! ఎందుకు నాన్నా ? జాతి భేదం శరీరాలకిగాని ....మనసుల కేమిటి ? ఏమిటి మేము చేసిన పాపం ? మగవాళ్ళకి ఎందులో తీసిపోయారు ఆడవాళ్ళు ? మీ అభిమానం రోషం ఆడపిల్లని కనగానే చచ్చి ఊరుకుంటాయెందుకూ? ఎన్నాళ్ళు నాన్నా ఇలా ?" ఆవేశం ఆవేదనగా మారి కళ్ళలో నీరు చిమ్మింది మాలతికి.

రుక్మిణమ్మ నోరెత్త లేకపోయింది. పాండురంగం ఆలోచనలు మరోలా ఉన్నాయి. 'నిప్పులాంటి తన కూతురిమీద ఈ నిందలు సృష్టించే దెవరు ? ఇలాంటి పుకార్లు పుడుతోంటే కానీ జన్మలో దానికి పెళ్ళి చేయగలడా ? ఈ దిగులులో ఉన్న ఆయనకి కూతురి గోడు చెవికెక్కలేదు.



### రంగులు మార్చుట

ఇంద్రజాల ప్రదర్శన జరుగుతోంది.

మెజీషియన్ తెల్ల కాగితాన్ని అనేక రంగులుగా మార్చి తిరిగి తెల్లగా మార్చాడు.

ప్రేక్షకులు చప్పట్లు కొట్టేశారు.

"ఇలా తెల్ల కాగితం రంగులు ఎవరైనా మార్చగలరా ?" ఛాలెంజ్ చేశాడు మెజీషియన్.

"నేను చేస్తా" అంటూ ప్రేక్షకులలోంచి ఓ వ్యక్తి వచ్చాడు స్టేజిపైకి

అతను మెజీషియన్‌కంటే ఎక్కువ రంగులు మార్చాడు తెల్ల కాగితాన్ని.

"మీరెవరు ?" ఆశ్చర్యంగా అడిగాడు మెజీషియన్.

"నేను మంత్రిని" అన్నాడతను.

—పై పాండురంగ (లక్ష్మీనారాయణపురం)

"ఊహు ! ఇంతకు ఇంత అరచి 'గీ' పెట్టినా మీరు నోరెత్తరు ! మీలాంటి తల్లి తండ్రీ ఉండబట్టే ఆడపుటుక ఇంకా.... ఈ ఆధునిక ప్రపంచంలో కూడ అవమానాలపాలౌతోంది" అన్నది మాలతి కసిగా చూస్తూ.

"ఇలాంటివి సినిమాల్లో చూడటానికి బాగుంటాయి. రేడియో నాటకాల్లో వినటానికి బాగుంటాయి. ఎందుకొచ్చిన తిరుగుళ్ళు.... ఎందుకొచ్చిన లెక్చర్లు. ఆడపిల్లవి అణిగి ఉండటం నేర్చుకో" అన్నాడు వ్యంగంగా నవ్వుతూ రాజశేఖరం.

"మీ చేత చెప్పించుకునే ఖర్మ నాకేం పటలేదు. మా నాన్నకి చెప్పేముందు పిల్లలను పెంచే పద్ధతి మీరు నేర్చుకోవాల్సింది ! పిల్లల్ని కని గాలికి వదిలేవారు అసలు కనకూడదు. కన్నారూ.... ! వెంటనే చంపుకోవాలి ! అంతేగాని నాలాంటి ఆడపిల్లల గొంతుకోసే ప్రయత్నం చెయ్యకండి" అంది ఆయన ముఖంలోకి తీవ్రంగా చూస్తు

పెద్దగా నవ్వాడు రాజశేఖరం "ఇదేమిటో కొత్త నాటకంలా ఉందమ్మోయ్ !" అన్నాడు.

"మహా గొప్పగా మాకు చెప్పొచ్చారు. దీనికేమిటి జవాబు ?" అంటూ లెటర్‌ని ఆయన దగ్గర పడేలా విసిరింది మాలతి.

ఆశ్చర్యంగా దాన్నందుకుని చదివి చెక్కు చెదరని గర్వంతో మాలతిని చూసాడు రాజశేఖరం. "ఇది నేను నమ్మను. ఒకవేళ నిజమే అయినా భయంలేదు. మగవాడి తప్పు అద్దంలో నీడ ! ఆడదానికి అలాకాదు. అది కెమెరాలో బిగింపబడిన బొమ్మ. అది ప్రకృతి చెప్పిన నిజం. మావాడికేం పరవాలేదు. కోరంటే కోటి మంది ఆడపిల్లలు క్యూలో నిల్చునుంటారు. పాపం ! ఆడపిల్లవి. ఎలా గట్టునపడతావో" మాలతిని జాలిగా చూసి దర్జాగా వెళ్ళిపోయారు రాజశేఖరం.

"ఛీ ! ఏం మనుషులు ? వీళ్ళు మనుషులు కాదు. నడిచే యంత్రాలు ! ఆత్మ విమర్శ రవంతైనా లేకుండా ఎంత నిర్లజ్జగా మాట్లాడుతున్నాడు ?!

"ఏమండీ ! ఏమిటీ ఘోరం ? నా పిల్లకేం పాపం తెలుసండీ ? జీవితాల్తో ఆడుకునే ఈ ఉత్తరాల గొడవేమిటి ?" అంది రుక్మిణమ్మ కంట తడి పెడుతూ.

"ఏమిటోనే ! నాకూ అంతు పట్టటంలా ! ఇలాంటి పుకార్లు పుడుతోంటే దీనికి జన్మలో పెళ్ళి చెయ్యగలనా !" అన్నాడు పాండురంగం దిగులుగా.

తల్లిదండ్రుల మాటలు వినీ విననట్టుగా వాళ్ళ మానాన వాళ్ళనొదిలి తన గదిలోకెళ్ళిపోయింది మాలతి.

కాసేపటికి కూతురుని ఊరడించే ఉద్దేశంతో పిచ్చితల్లి ఎంత బాధపడుతుందో !' అనుకుంటూ గదిలోకి అడుగుపెట్టి 'అమ్మో !' అనుకుని విస్తుపోయింది. మంచంమీద మహారాణిలా నిశ్చింతగా పడుకుని నవల చదువుకుంటోన్న మాలతిని చూసి 'హాఁ ! ఈ ఆపదకి నేనైతే గుండె పగిలి చద్దును. ఈ కాలం పిల్లలు మహా గట్టి పిండాలు...." అనుకుంటూ వెళ్ళిపోయింది.

తల్లి రావటం పోవటం చూసీ చూడనట్టుగా ఊరుకుంది మాలతి.

*    *    *

ఆ రోజు ఉదయాన్నే మేనకోడలి పెళ్ళికి వెళ్ళింది రుక్మిణమ్మ. తండ్రిని స్కూలుకి పంపించి పని తెముల్చుకుని టిఫిన్ తిని చీరకి ఎంబ్రాయిడరీ చేస్తూ హాల్లో ఈజీ చైర్‌లో కూర్చుంది మాలతి.

తడి ఆరని జుట్టుని విరబోసుకుని కూర్చుంది. నల్లగా బారుగా ఉన్న వెంట్రుకలు సిల్కులా మెరుస్తూ భుజాలమీద, వీపు మీద ఆడుకుంటున్నాయి. కాఫికలర్ తెలుపు కలగలిసిన పూలపరికిణీ తెల్లజాకెట్టు తెల్లని వోణీ ధరించి ఉంది. చెవులకి గోల్డు కవరింగ్


కొద్ది కాపీలే వున్నాయి!
త్వరపడండి!
అపురూపం-అద్భుతం-దివ్యశక్తి రహస్యం
అంబడిపూడి
"మోహినీ శక్తి"

చాతబడులు, పెట్టుబడు మందులు, వశీకరణం (మెస్మరిజం), ఆకర్షణ శక్తి క్షుద్ర శక్తులు, దెయ్యాలు, భూతాలు తంత్ర మంత్ర టక్కు టమారాలు నేర్చుకోడానికి, మందులు, మంత్రాలు తాయత్తులు ఎలా చేయాలి? ఏమి చేయాలి? వివరాలతో.. వెల: రూ. 10/-

• హిప్నాటిజం ...... రూ. 4/-
• సంకల్ప బలం ...... రూ. 5/-
• మీరూ మీ శక్తి ... రూ. 10/-

జలజ ప్రచురణలు
విజయవాడ - 3.



పోస్టల్ కోచింగ్‌ద్వారా ఉత్తీర్ణులుకండి!

1979 లో 8వ తరగతి పాసైనవారు 1982లో ఇంటర్‌కు అర్హులు. 1977 లో SSC లేక 1978లో ఇంటర్ పాసైనవారు బి.ఎ/బి.కాం. (ఫైనల్) 1981కి అర్హులు. బి.ఎ.బి.కాం; ఎం.ఎ/ఎం.కాం (ఫైనల్)కు అర్హులు. ప్రాస్పెక్టస్‌కై రు. 5/-లు ఎం.ఒ. చేయండి.

ఉషా ఈవినింగ్ కాలేజి (రిజిష్టర్డు)
1-7-378, కాకారంరోడ్, హైదరాబాద్-48
H.O. టి. నగర్, మద్రాసు-17



కావలెను

ప్రముఖ వాచ్‌కంపెనీకి ఆంధ్రప్రదేశ్‌లో సేల్స్‌మెన్ కావలెను.

నెలకు ఆదాయం కమీషన్ రు. 550/— లేదా జీతం గ్యారంటీగా ఇవ్వబడును.

రు. 150/— లు పెట్టుబడిపెట్టగలవారు మాత్రమే స్వంతచిరునామాగల కవరును పంపుతూ దరఖాస్తుచేయండి.

ADVERTISER (A-2),
P. Box 9441, Delhi-51

రింగ్స్ తప్ప మరే నగా లేకపోయినా చూపులు తిప్పుకోనీయని.... ఎంత చూసినా తనివి తీరని సహజసౌందర్యం మాలతిది. స్వభావంలోని తీవ్రత ముఖంలోకి ఠీవిని తెచ్చిపెట్టింది. దాన్నే చాలామంది గర్వంగా చెప్పుకుంటారు. కాని, ఆమె స్నేహం రుచి తెలిసిన వాళ్ళకి మాత్రమే ఆమె మనసులోని మాధుర్యం గురించి తెలిసేది. తన భవిష్యత్తు ఏ దిక్కుగా పయనించి ఏ గమ్యం చేరుతుందని మాలతి తీరిక చిక్కినప్పుడల్లా అనుకుంటూ ఉంటుంది.

బూట్ల టకటకలు విని గుమ్మంలోకి చూసింది. అక్కడ నిలబడిన వ్యక్తిని చూసి ఆమె కనుబొమలు ముడివడినాయి. అతను రెప్పవాల్చటం మరచినవాడిలా తనకేసి చూస్తున్నాడు. మనసున రేగిన అలజడిని అణిచేందుకు మాలతికి క్షణకాలం పట్టింది. గొంతు సవరించుకుంది.

"ఆరే! అప్పుడే ఆడపిల్లలకి కరువొచ్చిందా దేశంలో? మళ్ళీ మా గడపలో కాలు పెట్టారు" అంది నవ్వుతూ.

"నన్ను లోపలికి రానిస్తారా?" అన్నాడు మనోహర్ ఆమె మాటలు పట్టించుకోకుండా.

"తప్పకుండా! అదుగో కుర్చీ! వచ్చి కూర్చోవచ్చు" అన్నది లేవకుండానే.

వచ్చి కుర్చీలో కూర్చుని విచ్చిన కలువ పూవులా అమాయకంగా ఉన్న మాలతిని తదేకంగా చూస్తున్నాడు మనోహర్.

"ఊ! చెప్పండి! ఏమిటి విషయం?" అంది దారం చిక్కు విడదీస్తు.

"మీరు చేస్తున్న పనే.... చిక్కు విడిపించుకోవాలని వచ్చాను"

"అలాంటి పనులు మనకి చేత కావు. మీ నాన్నగారు మరింత బిగదీసి పోయారు"

"కిటుకు తెలుసుకుంటే అదెంత సేపు గాని.... నిజానికా ఉత్తరం మా కాలేజీలో ఓ అల్లరిమూక...."

"ఆపండి! కో అంటే కోటిమంది ఆడపిల్లలు క్యూలో నిలబడతారు మీ ముందు. ఓ ఆడపిల్లకి సంజాయిషీ చెప్పుకోవలసిన ఖర్మ మీకేమిటి!"

"ఆ కోటి మందిలో మీరు లేని ఖర్మే! వాళ్ళెంత అప్సరలైనా మనసుకు నచ్చిన వారి ముందు దిగదుడుపే. అసలు.... చూపుకే ఆనరు. నాకు మీరెంతో నచ్చారు. నాన్నగారు చెప్పింది విన్నాక మరింతగా.... ప్లీజ్! చెప్పండి. నా మీద నిందలతో వచ్చిన ఆ లెటర్ మీద అభిప్రాయం?" అన్నాడు ఆసక్తిగా.

"అలాంటి ఊసుకోలు వ్రాతలని నమ్మే ఓపిక నాకు లేదు, అయినా పక్షపాత ధోరణి సహించలేక ....ఆదే ఆడపిల్ల విషయంలో అయితే ఎలా ఉంటుందీ అని ఓ సమస్య సృష్టించాను. ఫలితమూ తెలిసింది. "ఛ! ఎంతపని చేసాను. తనే సమస్య సృష్టించానని చెప్పేసింది. కాసేపు తనని తానే తిట్టుకుంది మాలతి.

మనోహర్ కళ్ళు మెరిసాయి. "మీరు వ్రాసిన లెటర్‌ని నేను నమ్మాననుకున్నారా? అయినా తాజాపూలకీ కాగితం పూలకీ తేడా తెలుసుకోలేని వెర్రివాడినేం కాదు. మిమ్మల్ని చూసిన కళ్ళతో మరే ఆడపిల్లనీ నా జీవిత భాగస్వామిగా చూడలేను. నాకు మీరు కావాలి. నేను మిమ్మల్ని పోగొట్టుకోను" ప్రాధేయ పూర్వకంగా అన్నాడు మాలతి ముఖంలోకి ఆరాధనగా చూస్తూ.

"అది సరే! మీ నాన్నగారి మాటలకర్థం?"

"నిజానికి అది నాకు తెలీకుండా జరిగింది. నాన్నగారు జరిగింది చెప్పాక బాధపడ్డాను. సారీ! ఇప్పుడు చెప్పండి. నాతో పెళ్ళి మీ కిష్టమేనా?" అన్నాడు మాలతి కళ్ళలోకి చూస్తూ.

ఆలోచించింది మాలతి. తన/కలల్లోని రాజకుమారుడికుండాల్సిన అన్ని లక్షణాలూ ఉన్నవాడు మనోహర్. అనుకోకుండా భ్రమలు తొలిగినాయి. మరి.... ఇదివరకే ఇష్టపడినవాడు. మళ్ళీ ఏం చెబుతుంది? జవాబుగా మాలతి బుగ్గల్లో గులాబీలు పూచాయి. ఆ వాసనలు మనోహర్‌ని చేరి ఆహ్లాదపరిచాయి. చేతిలోని చీరని అడ్డదిడ్డంగా మడిచేసి "కాఫీ తెస్తాను" అంటూ లోపలికెళ్ళింది.

"హమ్మయ్య" అనుకున్నాడు మనోహర్.



## కాకిపిల్ల

వర్ధనమ్మకి కొడుకు వాసు అంటే అమితమైన ప్రేమ.

స్కూల్లో చేర్పించడానికి తీసుకెళ్ళిందో రోజు.

"మా వాడు కాస్త అల్లరి ఎక్కువ చేస్తాడు కానీ కొట్టకండి. వాడి మనసు చాలా సున్నితం" అంది మాష్టారితో.


"మరి చదువెలా? తెలియవస్తుందెలా?" అన్నారు మాస్టారు.

"పక్క పిల్లాడ్ని కొట్టండి చాలు" అంది వర్ధనమ్మ.

—ఆర్. ఉషారాణి (న్యూఢిల్లీ)

చూద్దాం ?

—ఐప్పలి



కాఫీ కప్పుతో వచ్చి "అమ్మ పెళ్ళికెళ్ళింది నాన్న స్కూలుకెళ్ళారు ఎలా?" అంది మెల్లిగా కప్పు అతని చేతికిస్తూ.

"అందుకేగా ఇంత ఈజీగా లైన్‌క్లియర్ అయింది" అన్నాడు కొంటెగా చూస్తు.

"ఊఁ మరి నాన్నతో ఏంచెప్పాలి?" అంది సిగ్గుపడుతూ.

"అదే? జాతిభేదం శరీరాలకి గాని మనసులకేమిటి? నాకు లేని సిగ్గు మీకు మాత్రం ఎందుకుండాలి. నేను వచ్చి మాట్లాడిన సంగతులు నాన్నతో చెప్పలేరా?" అన్నాడు చిలిపిగా.

"చెబుతాను! నాకేం భయం" అంది రోషంగా.

"మరి....ఏదీ భయం లేదుగా. ఒక్కసారి నా కళ్ళలోకి ఇదివరకులా చూడండి."

ముఖం మరింత ఎరుపెక్కి కళ్ళు వాలిపోయాయి మాలతికి. "బహు వచనంబాగుండ లేదు" అంది మెల్లిగా.

"మాలూ డియర్...." మాలతి కళ్ళలోకి మైకంగా ఆరాధనగా చూసాడు మనోహర్.

ఆ చూపుకి తత్తరపడింది మాలతి. ఆ పిలుపు వినగానే పరవశంగా మొయిలు చూసిన మయూరంలా పురి విప్పింది ఆమెహృదయం.

మళ్ళీ వీలైనంత త్వరలో పందిట్లో కలుసుకుందాం. వెళ్ళి వస్తాను మాలూ" అన్నాడు ఖాళీకప్పుక్రింద పెట్టేసి.

"నాన్నగార్ని కలవకుండానే .... భోజనం చేయకుండానే?" అంది చనువుగా కాస్త సిగ్గు జోడించి.

"లేదు! నాన్నగార్ని స్కూల్లో కలుస్తాను. సెలవులన్నీ కాపాడుకుంటున్నాను. అవి వచ్చే వసంతంలో చాలా అవసరం. మరి టైం లేదు వెళ్ళాలి" అంటూ లేచి చేయిచాచాడు మనోహర్.

అప్రయత్నంగా చేయి కలిపింది మాలతి. ఆ చేతిని సున్నితంగా నొక్కి చుంబించి వదిలాడు మనోహర్. 'మరి....సెలవు' అంటూ వెళ్ళాడు మనోహర్.

చుంబన మాధుర్యంలో నుండి తేరుకున్న మాలతికి మనోహర్ గడప దాటటం కనిపించింది. గుమ్మం దాకా వెళ్ళి కనుమరుగయే దాకా నిలబడింది.

ఆ రాత్రి పెరటిలో నిలుచున్న మాలతికి ఇదివరలో ఎన్నోసార్లు చూసిన పూర్ణచంద్రుడు కొత్తగా అద్భుతంగా మబ్బుల్లో నుండి బయట పడుతూ అచ్చు తన మనసుకి ప్రతి రూపంగా తోచాడు. ❋


ఇప్పుడు పూర్తిగా త్రుప్పు పట్టకుండా ప్లాస్టిక్ కోటెడ్ మెటల్ బాడీ మరియు డబుల్ మోటారుతో!




తయారీదార్లు:-

మెస్సర్స్ హిందూస్థాన్ కంబైన్స్, కోఠి టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదుట, హైదరాబాదు, ఫోను: 57686

★ మధుసూదన్ కార్పొరేషన్, టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదుట, కోఠి, హైదరాబాదు ఫోను -57686 ★ ఎలక్ట్రానిక్స్, ఇస్లామియా బజార్, హైదరాబాదు. ఫోను:-47039 ★ రాజ్‌కమల్ ఎలక్ట్రానిక్స్, చిక్కడపల్లి, హైదరాబాదు ఫోను:-61989 ★ షా ఎంటర్‌ప్రైజెస్ బ్యాంకువీధి, హైదరాబాదు ఫోను: 87520 ★ రమ్ ఎంటర్‌ప్రైజెస్, జవహర్‌లాల్ నెహ్రూరోడ్, హైదరాబాదు. ఫోను 41035 ★ రామ్ ఎలక్ట్రానిక్స్, జవహర్‌లాల్ నెహ్రూరోడ్, హైదరాబాదు ఫోను: 48282 ★ స్టార్ ఏజన్సీస్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు ఫోను 73951 ★ త్రిభువన్ ఎంటర్‌ప్రైజెస్, రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాదు, ఫోను: 78573 ★ మాన్‌జోగ్ హోమ్‌సెంటర్, టెలిఫోన్ భవన్ దగ్గర, హైదరాబాదు ★ షా కంబైన్స్, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాదు, ఫోను: 220975 ★ లక్ష్మి ఎలక్ట్రికల్ ఎంపోరియమ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు ఫోను: 70714

(B.A.P.